వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
కడప 5 డిసెంబర్ 2023

పకడ్బందీగా మిచౌంగ్ తుఫాను

# సహాయక చర్యలు చేపట్టాలి

**- సీఎం ఆదేశాల మేరకు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి**

**- జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్**



రాయచోటి, డిసెంబరు 4, ప్రభాతవార్త: మిచౌంగ్ తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు జిల్లాలో పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాల మేరకు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ అధికారులను ఆదేశించారు. బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణితో ఏర్పడిన మిచౌంగ్ తుపాను ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలపై సోమవారం అన్ని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన సహాయ చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గిరీష, ఎస్పీ కృష్ణారావు, జేసీ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్‌లు హాజరయ్యారు. ఉద్యాన పంటల ఉత్పత్తులను కాపాడుకోవడం, కోత కోసిన ధాన్యం కొనుగోలు చేయడం తదితరాలలో రాష్ట్ర సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ తుఫాన్ సందర్భంగా ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై ఆయన దిశా నిర్దేశం చేసి అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్ఓ సత్యనారాయణ, ఎస్డీసీ శ్రీలేఖ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా

# రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

**- జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్**



కడప క్రైం, డిసెంబరు 4, ప్రభాతవార్త: రానున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని రౌడీషీటర్లకు, ట్రబుల్ మాంగర్లకు, చెడు నడత గల వారికి జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. కడప, జమ్మలమడుగు, పులివెందుల, ప్రొద్దుటూరు, మైదుకూరు సబ్ డివిజన్ల పరిధిలో ఆయా డీఎస్పీలు, సీఐలు పెద్దఎత్తున కౌన్సెలింగ్ నిర్వహించారు. సద్బుద్ధితో జీవించాలని, అక్రమ కార్యకలాపాలు, సమస్యలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులో ఎలాంటి తప్పులు చేయమని భరోసా ఇస్తూ ట్రబుల్ మాంగర్లు, చెడు నడత గల వారి కుటుంబ పెద్ద లేదా బంధువుల పూచీ బాండ్లను ఇవ్వాలని పోలీసు అధికారులు సూచించారు.

## అలింకో ద్వారా విభిన్న ప్రతిభావంతులకు జరుగనున్న ఉపకరణాల పంపిణీ వాయిదా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప, డిసెంబర్ 4: "మిచౌంగ్" తుఫాన్ ప్రభావం కారణంగా... జిల్లాలో వర్షాలు పడుతున్న కారణంగా కమలాపురం నియోజకవర్గ పరిధిలో.. కమలాపురం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో రేపు (మంగళవారం) అలింకో ద్వారా విభిన్న ప్రతిభావంతులకు జరుగనున్న ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడమైనదని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ఈ కార్యక్రమం ఎప్పుడు జరిగేది త్వరలో తెలియచేయడం జరుగుతుందని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

జాతీయ రహదారిపై పొంగిపొర్లుతున్న

# నీటిని పక్కకు మరలింపు

**ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు**



రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 4 ప్రభాతవార్త
రైల్వేకోడూరు మండల సరిహద్దు ప్రాంతమైన బాలుపల్లె కొండల ప్రాంతంలో కొండల నుంచి తుఫాను దాటికి కొండపై నుంచి భారీగా వస్తున్న నీటిద్వారా వాహనాలకు పలురకాల ఇక్కట్లు పడుతున్న సందర్భంలో ఎట్టకేలకు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు జెసిబి ద్వారా రోడ్డుపైకి నీరు రాకుండా పక్క మార్గాన్ని ఏర్పాటు చేసి వాహనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. ఇటీవల మిచౌంగ్ తుఫాను దాటికి రైల్వేకోడూరు మండలంలోని బాలుపల్లె ప్రధాన రహదారి వద్ద సెలయేరులా ప్రవహిస్తున్న నీటి ద్వారా పూర్తిస్థాయిలో రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న సందర్భంలో ఎట్టకేలకు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డిలు వేగవంతంగా జెసిబి వాహనాన్ని పిలిపించి పూర్తిస్థాయిలో నీటిని పక్కకు మరలించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా తక్షణమే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమణ, మాజీ సర్పంచ్ జహంగీర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సర్వారాయసాగర్, వామికొండ ప్రాజెక్టు పనులకు మోక్షం



**ఎన్నాళ్లకెన్నాళ్లకు నిర్ణయం..**
**. ప్రాజెక్టుల పూర్తికి జగన్ సర్కార్ గ్రీన్ సిగ్నల్**

130 కోట్లతో రక్షణ, మిగతా పనులకు టెండర్లు పూర్తి

రాజంపేట అర్బన్, డిసెంబరు 4 ప్రభాతవార్త
ఉమ్మడి కడపజిల్లాలో ఎన్నికల ముందు 2 ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో చేపట్టి ఆయకట్టుకు నీరు అందించేదిశగా జగన్‌సర్కార్ నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టు పనులు చాలావరకు పూర్తయినా రక్షణ పరంగా ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఆయకట్టుకు నీరందించే పనులు లాంటి ప్రధాన పనులు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. వీటన్నింటిని పూర్తి చేసేందుకు జగన్ ఎన్నికల ముందు అయినా నిర్ణయం తీసుకోవడం ఆయకట్టు రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. 35 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే సర్వారాయసాగర్, వామికొండ రిజర్వాయర్ పనులు చేపట్టేందుకు గుత్తేదారు కూడా ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారు.
గాలేరు - నగరి ప్రాజెక్టులో అంతర్భాగమైన సర్వారాయసాగర్, వామికొండ రిజర్వాయర్‌లకు సంబంధించి గత కొన్నేళ్లుగా పనులు పెండింగ్‌లో ఉన్నాయి. వైఎస్ హయాంలో, చంద్రబాబు హయాంలో ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు నిధులు కేటాయించినా పూర్తి చేయలేకపోయారు. ఆ తర్వాత 2019లో అధికారం చేపట్టిన జగన్‌సర్కార్ ఈ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులో ఉదాసీనత వ్యక్తం చేశారని చెప్పవచ్చు. ఒకవైపు ప్రాజెక్టులో రక్షణ పనులు చేపట్టలేకపోవడం, డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం చేపట్టలేకపోవడం, రివిట్‌మెంట్ పనులు పూర్తి కాక పోవడం, భద్రత పనులు అసంపూర్తిగా ఉండడం, ప్రాజెక్టు గేట్లలో నీరు లీకేజి కావడం లాంటి పనులు పూర్తి చేసేందుకు నిధులు అవసరమని జిల్లా జలవనరులశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పుడో నివేదిక పంపారు. ఆ తర్వాత ఉన్నతస్థాయిలో ముఖ్య ఇంజనీర్ల పరిశీలన తర్వాత ఈ పనులు చేపట్టేందుకు అనుమతి లభించింది. 130 కోట్ల వ్యయంతో 2 ప్రాజెక్టుల్లో అన్ని పనులు పూర్తి చేసేందుకు టెండరు ప్రక్రియ పూర్తి చేసినట్లు గాలేరు - నగరి, సుజల స్రవంతి ఎస్ఇ మల్లికార్జునరెడ్డి 'వార్త'కు తెలిపారు. ఈ పనులు అవెక్సా ఇన్‌ఫ్రా సంస్థ టెండర్లలో పనులు దక్కించుకుంది. పనులు ప్రారంభించేందుకు సంస్థ ప్రభుత్వంతో ఒప్పందం కూడా కుదుర్చుకుంది. సర్వారాయసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు 25 వేలు ఎకరాలు కాగా, వామికొండ రిజర్వాయర్ ఆయకట్టు 10 వేల ఎకరాలు. ఈ ప్రాజెక్టుల కింద 2 డిస్ట్రిబ్యూటరీలు కూడా నిర్మించాల్సి ఉంది. డిస్ట్రిబ్యూటరీలు లేకపోవడంతో ఆయకట్టుకు నీరు అందించలేని పరిస్థితి. గ్రౌటింగ్ పనులు కూడా ప్రాజెక్టు భద్రత కోసం చేపట్టాల్సి ఉంది. రివిట్‌మెంట్ పనులు కూడా చేయాల్సి ఉంది. వీటన్నింటితో పాటు 2 ప్రాజెక్టులను సంపూర్ణంగా ముగించాలంటే 130 కోట్లు ఖర్చు చేస్తే కాని వీలు పడదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అయినా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయడం సంతోషించదగ్గ విషయమే. 2 నియోజకవర్గాల రైతులకు ఈ 2 ప్రాజెక్టులు వరప్రసాదినిగా చెప్పవచ్చు. కృష్ణాజలాలు 30 వేల ఎకరాలకు అందించాలంటే ఈ 2 ప్రాజెక్టులను పూర్తి చేయాల్సి ఉంది. వెంటనే పనులు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పరుగులు తీస్తున్న వాగులు - వంకలు

**- నీరు చేరక దాహం...**

## దాహం అంటున్న సాగునీటి చెరువులు

రాజంపేట, డిసెంబర్ 4ప్రభాతవార్త:
గత రెండుమూడులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న నీచౌ తుఫాన్ ఎడతెరపి లేకుండా కురుస్తున్న నానుడు వానలకు రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లో ఓ మోస్తారు వర్షాలు కురిశాయి. దీంతో కోడూరు, శెట్టిగుంట ప్రాంతాల్లోని గుంజీనరు, వాగునీటికోన వంకలు పరుగులు తీస్తూ ప్రవహిస్తున్నాయి. అయితే వీటి ద్వారా నీరు చేరాల్సిన చెరువులు నీరు చేరక దాహం.. దాహం అంటూ నిర్వీర్యం అయిపోయాయి. వేల హెక్టార్ల ఆయకట్టు వరకు సాగునీరు అందించే సాగునీటి కుంటలు, చెరువులు కబ్జాదారుల కాబన్న హస్తలలో అక్రమణకు గురయ్యాయి. సాగునీటి చెరువులు, కుంటలు దాదాపుగా సాగుభూములైపోయాయి. ఈ నేపథ్యంలో వీటిని అక్రమించిన అక్రమణ దారులు చెరువులకు నీటిని చేర్చే కాలువలను పూర్తిగా పూడిపించారు. దీంతో వర్షాలకు ప్రవహించే వాగులు, వంకల నీరు అప్పటి లాగా చెరువుల్లోకి చేరకుండా పక్కదారిన పడి ఉరకలు తీస్తున్నాయి. దీంతో ఎంత భారీ వర్షాలు కురిసిన చెరువులు మాత్రం దాహార్తితో దాహం... దాహమంటూ గొంతెండెతట్లు తడి ఆరిన గొంతుతో ఎదురు చూడక తప్పడం లేదు. ఇప్పటికే చెరువుల మరమత్తుల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ప్రభుత్వ ప్రజాధనాన్ని ఖర్చు చేసింది. అయితే పనులు చేపట్టినప్పటికీ అవి శాశ్వితంగా చేపట్టినట్లే తెలుస్తోంది. కబ్జాదారుల కోసమే సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు కోట్లాది రూపాయల ప్రభుత్వ ప్రజాధనాన్ని మరమత్తుల పేరుతో దుర్వినియోగం చేసినట్లు తెలుస్తోంది. ప్రజలకు, రైతులకు ఏ మాత్రం ఉపయోగం లేదని తెలుస్తోంది. చెరువుల మరమత్తులు నీరు నిలువరించేందుకు చేపట్టి ఆయకట్టు వరకు పంటలను పండించుకునేందుకు సాగునీరు అందించే విధంగా పనులు చేపట్టవలసి ఉంది. అయితే అధికారులు వీటిని తుంగలో తొక్కి చెరువులకు నీరు చేరి ఆక్రమణలకు గురైన కాలువల మరమత్తులు చేయకుండా చెరువుల పనులు చేసి కాంట్రాక్టర్లు కోట్లు మింగితే అధికారులు కమిషన్లు మింగి నిరుపయోగమైన పనులు చేసి నిధులను నిలువునా పూడిదలో పోసిన పన్నీరులా చేశారనడంలో ఏ మాత్రం సందేహం లేదు. గత నాలుగేళ్ల క్రితం జిల్లాలోని అనేక చెరువులు మరమత్తు పనులు చేసేందుకు దాదాపు వంద కోట్లకు పైగానే టెండర్లు పిలిచారు. వీటి కోసం నిధులు కూడా మంజూరు చేసి పనులు ప్రారంభించారు. కొన్ని చెరువులకు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు పనులు చేయకపోవడంతో వాటి పనులు పూర్తిగా ఆగిపోయాయి. మిగిలిన చెరువుల పనుల విషయానికి వస్తే గత నాలుగేళ్ల నుంచి సక్రమంగా నిధులు మంజూరు కాగా నత్తనడకన సాగుతున్నట్లు తెలుస్తోంది. గతరెండుమూడు రోజుల నుంచి కురుస్తున్న నీచౌక్ తుఫాన్ ప్రభావం అధికమై చెరువులకు నీరు చేరితే పనులు చేయించిన చెరువులే కుండా ఉన్న చెరువులకు కూడా చేరిన నీటిని నిలువ ఉంచుకునే సామర్థ్యం కలిగిన కట్టలు కూడా సక్రమంగా లేనట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి చూస్తే వర్షాలు కూరవక అనావృష్టి, భారీగా కురిస్తే అతివృష్టి అనే చందంగా ఈ జిల్లాలోని చెరువుల పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది.

# పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు

**గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా**





మదనపల్లె, డిసెంబర్ 4 ప్రభాతవార్త :
రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం జరుగుతోందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. సోమవారం రూరల్ మండలం కొండామర్రిపల్లె సచివాలయ పరిధిలోని ఇసుకనూతనపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం మంజూరు చేస్తున్న నవరత్న పథకాల బుక్‌లెట్‌ను గడప గడపకు తీసుకెళ్ళి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. పేదల కోసం కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని మళ్ళీ ఆదరించాలంటూ కోరారు. పట్టణంలోని మద్యాహ్నం త్యాగరాజవీధి, 20వవార్డులో వైఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. నీరుగట్టువారిపల్లెలోని 33వ వార్డులో జెండావిష్కరణ ఏపికి జగన్ ఎందుకు కావాలన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయాల్లో చేసిన అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, వైస్‌ఛైర్మెన్ జింకాచలపతి, తట్టిశ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు చూపు..

# మేడా బాబు వైపే..?

**- తెలుగుదేశం అధిష్ఠానం దృష్టిలో ప్రథమ స్థానం మేడా విజయశేఖర్‌రెడ్డి(బాబు)దే!**





రాజంపేట, డిసెంబరు 3, ప్రభాతవార్త: కడప-అన్నమయ్య ఉమ్మడి జిలల్లాలో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిత్వం తెదేపాకు కీలకంగానే మారినట్లు తెలుస్తోంది. ఈ నియోజకవర్గం నుంచి తెదేపా-జనసేన పార్టీల సమ్మేళనంతో సుమారు 7 మంది అభ్యర్థులు తెరపైన పోటీలో ఉన్నట్లు కనబడుతున్నారు. అయితే రెండు పార్టీల సమ్మేళనంతో తెరవెనక కూడా కొంత మంది అభ్యర్థులు అభ్యర్థిత్వం కోసం అంతర్గతంగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. అయితే తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు ఆలోచన, చూపు మాత్రం మేడా విజయశేఖర్‌రెడ్డి(బాబు) వైపే ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అనేక మంది బహిరంగంగానూ, అంతర్గతంగానూ అభ్యర్థిత్వంపై ఆశలు పెట్టుకొని ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తూ తమకే టికెట్ అనుకుంటున్న రాజంపేట తెదేపా అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు సుధీర్ఘమైన సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తుంది. దీనిని బట్టి చూస్తే రాజంపేట గెలుపు అభ్యర్థిని అధిష్ఠానం దృష్టి ఒక మేడా విజయశేఖర్‌రెడ్డిపై ఉన్నట్లు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సర్వే సమాచారం కూడా ఉన్నట్లు తెలుస్తోందది. ఇప్పటికే గత 15 రోజుల ముందే రాష్ట్రంలోని అన్ని స్థానాల అభ్యర్థులు రహస్య జాబితాను కూడా అధిష్ఠానం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. దీనంతటికి కారణం ప్రస్తుత ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి 2014లో తెదేపా వైపు పోటటీ చేసి కడప జిల్లాలోని 11 స్థానాల్లో రాజంపేట స్థానాన్ని తెలుగుదేశం పార్టీకి నిలిపాక అదే విధంగా 2019లో తెదేపా నుంచి వైసీపీలో చేరి రాజంపేట టికెట్ దక్కించుకొని అధిక మెజార్టీతో గెలుపొందారు. ఈ నేపథ్యంలో పార్టీ ఏదైనా రాజంపేట నియోజకవర్గంలో మేడా మల్లికార్జునరెడ్డే వారధి, విజయసారథి అనే నానుడి నమ్మకాన్ని రాజంపేట నియోజకవర్గం ప్రజలకు పార్టీ అధిష్ఠానంలో పేరు సంపాదించుకున్న నాయకుడిగా నిలిచారు. ఈ పరిస్థితుల్లో రాబోయే 2024లో ఆయనను ఎదుర్కొనడం ఏ వర్గంతో అయ్యే పని కాదని బాహాటంగా తెలుస్తోంది. తెదేపా అధిష్ఠానంలో కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాజంపేట అసెంబ్లీ టికెట్ రెడ్డి సామాజిక వర్గానికే ఇవ్వాలని నిశ్చయించుకున్నట్లు కూడా సమాచారం. దీనికి సరైన అభ్యర్థిగా మేడా విజయశేఖర్‌రెడ్డిని ఖరారు చేసే ఆలోచనలు మెండుగా ఉన్నట్లు సమాచారం. ఇదే జరిగితే ఇంట్లో వాడే కంట్లో పుల్ల అన్న చందంగా ఉండడమే కాకుండా రాజంపేట నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి ఎవరైనా దేశం అభ్యర్థిగా మేడా బాబు గట్టి పోటీ ఇచ్చి గెలుపొందే అవకాశాలు కూడా మెండుగా ఉంటాయన్న ఆలోచనలు కూడా అధిష్ఠానంలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు మేడా విజయశేఖర్‌రెడ్డికి నియోజకవర్గంలో అధికంగా ప్రజలు, కార్యకర్తల ఆధరణ ఉంది. ఈయన 2006 నుంచి తెదేపాలో కీలకమైన నాయకునిగా పీలేరు, రాజంపేట నియోజకవర్గాలలో ఇన్‌ఛార్జి బాధ్యతలు కూడా చేపట్టి పార్టీ కోసం పని చేసిన నాయకుడుగా చంద్రబాబు నాయుడికి అత్యంత దగ్గరగా ఉంటూ నమ్మకమైన సీనియర్ కార్యకర్త, ఉన్నత విద్యావంతునిగా, ప్రజలలో మన్ననలు పొంది అనునిత్యం ప్రజలు, పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం శ్రమించే మంచి వ్యక్తిగా చంద్రబాబునాయుడు దగ్గర మంచి గుర్తింపును తెచ్చుకున్న వ్యక్తులలో కూడా విజయశేఖర్‌రెడ్డి (బాబు) ఒకరని చెప్పడం విశేషం.

## రాజంపేటలో ప్రధాన రహదారి జగదిగ్బంధనం. భారీ వర్షంతో సబ్ స్టేషన్ వద్ద జలమయం..

రాజంపేట అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త
ఎడతెరిపిలేని వర్షం పట్టణాన్ని జలమయం చేసింది. రాత్రి 7 గంటల నుంచి మూడు గంటల పాటు కుంభవృష్టిగా వర్షం కురిసింది. దీంతో పలు రహదారులు జలమయం అయిపోయాయి. మార్కెట్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు నీరు నిలిచిపోయింది. మహబూబ్ నగర్ నుంచి సబ్ స్టేషన్ వరకు నడుముల్లోతు నీరు నిలిచిపోయింది. పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు పసిగట్టి ప్రజలను అప్రమత్తం చేశారు. అయ్యప్ప ఆలయంలో సుమారు వందమంది పూజ చేస్తుండగా అక్కడికి వెళ్లి పాత రోడ్లోకి వెళ్ళవద్దని హెచ్చరించారు. అంతేకాకుండా ధనాసుపల్లె, బిఎస్ఎన్ఎల్ రోడ్డు, గడ్డి వీధి, ఈడికి పాలెం, కసాయి వీధి, నూనెపల్లి రోడ్ లోని వినాయక స్వామి ఆలయం వీధులు జలమయపోయాయి. పోలీస్ స్టేషన్ వద్ద ,ఆర్టీసీ బస్టాండ్ వద్ద ,ఆర్ అండ్ బి బంగ్లా వద్ద, మోకాటి లోతు నీరు నిలిచింది. మరోవైపు ఎడతెరిపిలేని వర్షంతో రాత్రివేళ ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రాజంపేట పట్టణంలో సుమారు ఆరు సెంటీమీటర్ల వర్షం మూడు గంటల వ్యవధిలోనే కురిసింది...



# హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా అధికారుల చర్యలు

**- రోడ్ల విస్తరణ నష్టపరిహారం చెల్లింపులో అక్రమాలు - వైఎస్ఆర్ విగ్రహాల ఏర్పాటుకు కోట్ల ప్రజాధనం వృధా**
**- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి**

పులివెందుల, డిసెంబర్ 04, ప్రభాతవార్త ః
పులివెందులలో హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా అధికారులు వ్యవహరిస్తున్నారని, ప్రజల జీవితాలు పనంగా పెట్టి అభివృద్ధి పనులు చేయడం ఏమిటని రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని అతని స్వగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గాడిచర్ల కుటుంబ సభ్యులు మార్కెట్ నిర్వహణ కోసం మాత్రమే భూమిని దానంగా ఇచ్చారన్నారు. ఆ స్థానంలోని మార్కెట్‌ను గతంలోనే బయటకు తరలించి మున్సిపల్ కాంప్లెక్స్ కట్టారని, దానిని పడగొట్టి మళ్లీ నూతన కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారన్నారు. ఆ సమయంలోనే దేవర సిరిబండి వెళ్లే మార్గం గురించి నిరసన చేశామని, కానీ హిందూ ప్రజల మనోభావాలు పట్టించుకోకుండా సిరిబండి వెళ్లే మార్గం ఏటవాలుగా బీములతో కట్టారన్నారు. జిల్లా కలెక్టరు కూడా ట్రాక్టరు కట్టి సిరిబండిని నడపండి అని చెబుతూ ఉంటే స్థానిక నాయకులు కానీ, అధికారులు కానీ అది సంప్రదాయానికి విరుద్ధం అని చెప్పకపోవడం ముమ్మాటికీ హిందువుల మనోభావాలు దెబ్బతీయడమే అన్నారు. సిరిబండికి ట్రాక్టరు కట్టే విధానం ఎక్కడా లేని సంప్రదాయాన్ని పులివెందులలో అమలు చేయాలని అనుకోవడం మంచిది కాదన్నారు. మేము చెప్పినదే జరగాలనే అహంభావం విడనాడి ప్రజల అభీష్టం ప్రకారం సిరిబండి మార్గాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. అభివృద్ధి పనులకు తెదేపా విరుద్ధం కాదని, నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ విగ్రహాలను పదే పదే మార్చి నూతన నిర్మాణాలు చేయడం ద్వారా కోట్ల రూపాయల ప్రజాధనం వృర్థం



అవుతోందన్నారు. యూపీలో మాయావతి కూడా లక్నోనగరంలో పార్టీ గుర్తు ఏనుగు విగ్రహాలను మార్చి మార్చి నిర్మించి వేల కోట్ల ప్రజా సొమ్ము వృధా చేసి ఇప్పుడు సీబీఐ దెబ్బకు పార్టీని మూసివేసే స్థితికి వచ్చిందన్నారు. ఇక్కడ కూడా ప్రభుత్వం మారితే అవే పరిస్థితులు పునరావృతం అవుతాయన్నారు. రోడ్ల విస్తరణలో నష్టపరిహారం చెల్లించడంలో రాజకీయ పలుకుబడి ఉన్న వారికి లక్షల రూపాయలు ఇవ్వడం, సామాన్యులైతే ఆ రికార్డులు తీసుకురమ్మని చెప్పి రికార్డులు సరిగా లేవని చెప్పి నష్టపరిహారం ఇవ్వకుండా ఉండడం దారుణం అన్నారు. డీకేటీ వారికి పరిహారం ఇవ్వమని చెప్పడం ఇలా సామాన్యులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. పట్టణ ప్రధాన రోడ్డులో వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నివాసితుల జీవిత ప్రాణాలు పణంగా పెట్టి బోలేవార్డు నిర్మించడం అధికారుల అవివేకం అన్నారు. ఆ ప్రాంతం భౌగోళిక స్వరూపంపైన ఏ మాత్రం అవగాహన తెలియని వ్యక్తి విజయ్‌కుమార్ ఇచ్చిన ప్లాన్ ప్రకారం గరండాల వంక సుందరీకరణకు కోట్లు ఖర్చు చేయడం జరుగుతోందన్నారు. ముందు ఆ కాలువపైన ఉన్న అక్రమణాలు తొలగించాలని, లేకుంటే భారీ వర్షాలు వస్తే కాలువ పొంగి పొర్లుతుందన్నారు. దాని వల్ల కోట్ల రూపాయల ప్రజాధనం వ్యర్థం చేయడమే అన్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. అప్పుడు ప్రజల నిధులు దుర్వినియోగం చేసినందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి, పట్టణ తెలుగు యువత కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంగవైకల్యం శరీరానికే కానీ.. మనసుకు కాదు



వేంపల్లె, డిసెంబర్ 04, ప్రభాతవార్త ః అంగవైకల్యం శరీరానికే కానీ.. మనసుకు కాదని వేంపల్లె ఎంపీడీవో దివిజా సంతపి, ఎంఈవోలు జాఫర్‌సాదిక్, స్టాలిన్‌ఐజాక్‌లు అన్నారు. ప్రపంచ దివ్యాంగ దినోత్సవ వేడుకలు సోమవారం వేంపల్లె భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఐఈఆర్టీలను ఘనంగా సన్మానించారు. భవిత కేంద్రంలోని చిన్నారులు అన్నిరంగాలలో రాణిస్తున్నారని, క్రీడలలో కూడా ప్రతిభ కనపరుస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రానికి కావల్సిన సదుపాయాలు కల్పించేందుకు ముందుంటానని ఉర్దూ హైస్కూల్ హెచ్ఎం ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఫిజియోథెరఫిస్టు డాక్టర్ ఆనంద, హెచ్ఎం రాజేశ్వరి, ఐఈఆర్టీలు యశోద, సుజాత, సీఆర్పీలు కల్యాణి, నాగరాణి, సూర్యకుమారి, సీజీవీ సుజాత పాల్గొన్నారు. ప్రొద్దుటూరు మదర్‌థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి షాకీర్‌హుసేన్, బాషా, అల్తాఫ్‌లు 40మంది పిల్లలకు గిఫ్ట్‌బాక్సులు అందించారు. సమగ్ర శిక్ష ద్వారా వచ్చిన ట్యాబ్‌లను చందు, విష్ణు వినికిడి లోపం గల పిల్లలకు అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఐఆర్టీలను ఘనంగా సన్మానించారు.

# ముస్లీం సోదరుల ఆత్మీయ సదస్సు



పీలేరు, డిసెంబరు 04 ప్రభాతవార్తః పట్టణంలోని తెదేపా కార్యాలయంలో బుధవారం (6వతేదీ) జరిగే ముస్లీం మైనారిటీ సోదరుల ఆత్మీయ సదస్సును జయప్రదం చేయాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమానికి తెదేపా అనుబంధ సంఘం ముస్లీం మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలాని ముస్తాఖ్ అహ్మద్ ముఖ్య అతిధిగా రానున్నారు కావున నియోజకవర్గంలోని ఆరుమండలలా ముస్లీం మైనారిటీ సోదరులు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

## జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో

# విద్యార్థిని జాతీయ స్థాయికి ఎంపిక



ములకలచెరువు, డిసెంబర్ 4 ప్రభాతవార్త :
జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో మండలంలోని బురకాయలకోట జడ్పిహైస్కూల్ విద్యార్థిని ప్రతిభ చూపింది. మండలంలోని బురకాయలకోట హైస్కూల్లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆప్రా జాతీయ బాలల సైన్స్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయవాడలనో కోనేరు లక్ష్మయ్య యూనివర్శిటిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి జాతీయస్థాయికి ఎంపికైంది. ఈ విద్యార్థిని డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా యాంటిబయోటిక్ మందులను వాడటం వల్లనే వచ్చే దుష్పరిణామాలు తెలపడం, వాటి స్థాయిలో సమాజంగా లభించే యాంటిబయోటిక్స్‌ని ఉపయోగించడం ఎలా అనే ప్రాజెక్టులో ప్రతిభ చూపింది. ఈ ప్రాజెక్టు గైడ్ టీచర్‌గా జీవశాస్త్ర ఉపాధ్యాయుని రెడ్డిరాధా వ్యవహరించారు. జనవరిలో జరిగే నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపిక కావడంతో ప్రతిభ చూపిన విద్యార్థిని, గైడ్ టీచర్స్ పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం నాగమోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోర్టుస్టేలో ఉన్న ప్రభుత్వస్థలం ఆక్రమిస్తే సహించం

## వలసపల్లె గ్రామ ప్రజలు హెచ్చరిక



మదనపల్లె, డిసెంబర్ 4 ప్రభాతవార్త :
కోర్టు స్టేలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని లారీ అసోసియేషన్ పేరుతో ఆక్రమిస్తే సహించేది లేదంటూ వలసపల్లె గ్రామ ప్రజలు హెచ్చరించారు. సోమవారం వలసపల్లెలో గ్రామసర్పంచ్ తనయుడు నాగరాజరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గ్రామప్రజలు మాట్లాడారు. వలసపల్లె గ్రామం జాతీయరహదారి పక్కన సర్వేనెంబర్ 711లో ఉన్న ప్రభుత్వస్థలాన్ని లారీ అసోసియేషన్ పేరుతో ఆక్రమణకు గురైందన్నారు. ఈ స్థల విషయంపై హైకోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం స్టే విధించిందన్నారు. ఈ స్థలం సమీపంలో నవోదయ, కేంద్ర విద్యాలయాలు ఉన్నాయని లారీ అసోసియేషన్ ఏర్పాటు చేస్తే విద్యానిలయాలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ స్థలాలను ఇతర ప్రజాప్రయోజనాలకు సంబంధించిన భవనాలు నిర్మించాలని లారీ వారికి కేటాయించరాదన్నారు. కోర్టు స్టే విధించిన స్థలం అన్యాక్రాంతం అయితే రెవెన్యూ అధికారులు చూస్తూ ఊరుకోవడం భావ్యం కాదన్నారు. స్థలం అన్యాక్రాంతానికి గురైతే రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. గుంటివారిపల్లె రిజర్వాయర్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన వారికి ఈ స్థలంలో ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సురేంద్రరెడ్డి, సాంబశివారెడ్డి, మనోహర్‌రెడ్డి, అమరనాథ్‌రెడ్డి, చెంగారెడ్డి, మహదేవరెడ్డి, జన్నేరాజేంద్రనాయుడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విదుల్లో పాల్గొనే

# ఉద్యోగులు ఈవీఎంల పై అవగాహనఈఆర్వో గోపాలకష్ణ



పీలేరు, డిసెంబరు 04 ప్రభాతవార్తః ఎన్నికల విదుల్లో పాల్గొనే ఉద్యోగులు ఈవీఎంల వినియోగంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఓటర్ల నమోదు అధికారి గోపాలకష్ణ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ సమావేశ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరుమండలాలకు చెందిన 50 మంది సెక్టోరల్ అదికారులకు ఈవీఎంల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ఈఆర్వో మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న బ్యాలెట్ యూనిట్‌లో 16 మంది వరకు అభ్యర్థులు వారికి కేటాయించిన గుర్తులు మాత్రమే ఉంటాయని అంతకు మించి అభ్యర్థులు పోటీలో ఉంటే అదనంగా మరో బీయు ను వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. ఓటరు తనకు నచ్చిన అభ్యర్థి గుర్తుకు ఓటు వేశాక, ఆగుర్తు అభ్యర్థి పేరు వరుస సంఖ్య ఈవీఎంలో ఏడు సెకండ్ల పాటు కనబడుతుందని, తరువాత ప్రింట్ బాక్సులో పడుతుందన్నారు. తహశీల్దారు ధనుంజయలు , గణాంకాల అధికారి రామమోహన్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై ఓటరుకున్న అనుమాలను ప్రజల్లోని అపోహాలు నివత్తిచేయాల్సిన అసరం బాద్యత సెక్టోరియల్ అధికారులపై ఉందన్నారు. శిక్షణ పొందిన వారు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో పర్యటించి అక్కడ పరిస్థితులు, మౌళికవసతులపై నివేదికలు అందివ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో గుర్రకొండ, కలకడ, కేవి.పల్లె, వాల్మీకిపురం, కలికిరి, పీలేరు మండలాలకు చెందిన సెక్టోరియల్ అదికారులు, పీలేరు,గుర్రకొండ, కేవి.పల్లె మండలాల తహశీల్దార్లు ధనుంజయలు, ఖాజాబీ, నరసింహులు, ఏఎస్ఓ రామమోహన్, ఆర్ఐ చాణక్య తదితరులు పాల్గొన్నారు.
ఫోటోరైటప్ః సమావేశంలో మాట్లాడుతున్న ఈఆర్వో గోపాలకష్ణ(5)

# మదనపల్లె తాలూకా సిఐగా శేఖర్



మదనపల్లెక్రైం, డిసెంబర్ 4 ప్రభాతవార్త :
మదనపల్లె తాలూకా సిఐగా ఎన్.శేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడున్న సిఐ సత్యనారాయణ విఆర్‌కు బదిలీ కావడంతో అనంతపురం జిల్లా నుంచి శేఖర్‌ను బదిలీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మదనపల్లె తాలూకా స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

# తుఫాన్‌తో మదనపల్లెలో వణికిస్తున్న చలి

## ఇబ్బందుల్లో వృద్దులు, పిల్లలు

మదనపల్లె, డిసెంబర్ 4 ప్రభాతవార్త:
తుఫాన్ ప్రభావంతో మదనపల్లెలో సోమవారం చలితో పిల్లలు, వృద్దులు వణికిపోయారు. గత రెండు రోజులుగా తుఫాన్ ప్రభావంతో మదనపల్లె పరిసర ప్రాంతాల్లోని ప్రజలు చలి, తేలికపాటి వర్షాలతో ఇబ్బందులకు గురయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల పలువురు ఇండ్లకే పరిమితం అయ్యారు. తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉంటుందన్న ప్రభావంతో ప్రభుత్వం పాఠశాలలకు, కళాశాలలకు సెలవు ప్రకటించింది. ప్రభుత్వ కార్యాలయాల్లో స్పందనా కార్యక్రమాలు కూడా రద్దు చేశారు. సాధారణంగానే మదనపల్లె వాతావరణం చిన్నపాటి మార్పుతోనే పట్టణమంతా చల్లబడిపోతుంది. అలాంటిది తుఫాన్ ప్రభావం వల్ల గత మూడు రోజులుగా మదనపల్లె డివిజన్ చలి తీవ్రతతో ఉష్ణోగ్రతలు పూర్తిగా తగ్గిపోయాయి. ఇక వేసవి విడిది అయిన హార్సీలీహల్స్ చలి తీవ్రత, మంచుతో కప్పుకొంది. ఇంకా రెండు రోజులు పాటు తుఫాన్ ప్రభావం ఉంటుందంటూ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వర్షం ఎక్కువ అయితే వరిపంట, టమోటా ఎక్కువగా దెబ్బతినే ప్రమాదం ఉందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

## తీసుకువచ్చిన సీఎం జగన్‌కు మద్దతుగా ర్యాలీ




కడప కార్పొరేషన్, డిసెంబరు 4, ప్రభాతవార్త: విద్యా సంస్థలను తీర్చిదిద్దిన సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్యా రంగాన్ని పూర్తిగా మార్చివేశారని వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పి.చైతన్యరెడ్డి, కడప జిల్లా అధ్యక్షుడు పసుపులేటి సాయిదత్త, నగర అధ్యక్షుడు సందీప్‌రెడ్డిలు అన్నారు. నాలుగున్నరేళ్ల జగన్ ప్రభుత్వంలో చేసిన మంచిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వసీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులతో సోమవారం కడప కోటిరెడ్డి సర్కిల్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పి.చైతన్యరెడ్డి, కడప జిల్లా అధ్యక్షుడు పసుపులేటి సాయిదత్త, నగర అధ్యక్షుడు సందీప్‌రెడ్డిలు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ధీటుగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ గెలవడం ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదం

## సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్



పీలేరు, డిసెంబరు 04 ప్రభాతవార్తః దేశంలో నాలుగు రాష్ట్రాల్లో జరిగినటువంటి ఎన్నికల్లో మూడింటిలో బీజేపీ గెలవడం ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదం ఏర్పడే పరిస్థితి వస్తుందని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఇదే జరిగితే భారత రాజ్యాంగాన్ని మార్చిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాలు సీపీఐ కోదండరాం పార్టీని కలుపుకొని ఎన్నికల్లో గెలవడం శుభపరిణామం అన్నారు. ఆనాడు తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ సాధించుకోవడం వారు నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఎంతోమంది బలిదానాలతో తెలంగాణ ఏర్పాటు అయిందని దాని అదునుగా తీసుకుని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ దాదాపు 10 సంవత్సరాలు పాలించిన విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకున్నటువంటి పరిస్థితి కూడా మనం చూశామన్నారు. తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి పోటీచేసి గెలవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక, ఉపాధ్యాయులు, మేధావులు, ప్రజానీకం, ఎదుర్కొంటున్న సమస్యలపై శాసన సభలో ప్రస్తావించడానికి ఇది మంచి అవకాశంగా మేము భావిస్తున్నామన్నారు. కాంగ్రెస్ విజయంలో కీలకపాత్ర పోషించినటువంటి ఒక లక్ష్యం కోసం పనిచేసినటువంటి వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయన టార్గెట్ కేసీఆర్‌ను దింపడమే అని పట్టువదలని విక్రమార్కుడిలా కాంగ్రెస్ అధికారంలో తేవడం జరిగిందన్నారు. ఆయనకు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ ప్రజలు ఏమార్పు కోసం మీకు అధికారం ఇచ్చారో ఆవిధంగా పరిపాలన సాగించాలని కోరారు.

# వాలంటీర్లను తొలగిస్తే ఉద్యమిస్తాం

## బిఎస్‌పి నాయకులు హెచ్చరిక



మదనపల్లె, డిసెంబర్ 4 ప్రభాతవార్త :
విధి నిర్వహణలో ఉన్న వాలంటీర్లను చిన్న సాకుతో తొలగిస్తే ఉద్యమిస్తామంటూ బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతంకుమార్ తెలిపారు. వాలంటీర్లను తొలగించడాన్ని నిరసిస్తూ సోమవారం మున్సిపల్ కార్యాలయం నందు బిఎస్‌పి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని 10వ వార్డులో నాలుగన్నరేళ్ళగా సేవలు అందించిన సంధ్యారాణి, రవికుమార్‌లను జగనన్న ఆరోగ్య సురక్ష, ఆయుష్మాన్‌భారత్, ఈకేవైసి చేయలేదని కారణాలు చూపించి తొలగించడం భావ్యం కాదన్నారు. వారు విధినిర్వహణలో టార్గెట్ ప్రకారం వందశాతం పనిచేశారని కక్షసాధింపుతోనే తొలగించడం జరిగిందన్నారు. వాలంటీర్లు పార్టీలకు అతీతంగా సేవ చేస్తుంటే వారిని తొలగించడం ఎంతవరకు సమంజసం అన్నారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. అనంతరం కమీషనర్ ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు రమణ, బాలాజి, శివ, శీనూ, ప్రశాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రాలయంలో ఘనంగా కార్తీకమాస 3వ సోమవారం పూజలు

రాయచోటి రూరల్, డిసెంబరు 4, ప్రభాతవార్త: హిందువుల పవిత్ర మాసమైన కార్తీక మాసోత్సవాలలో భాగంగా సోమవారం రాయచోటి పట్టణంలోని శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవస్థానంలో కార్తీక 3వ సోమవారం పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వైస్ ఛైర్‌పర్సన్ పోలంరెడ్డి విజయ, ఆలయ ఈవో డీవీ రమణారెడ్డిల ఆధ్వర్యంలో శ్రీఅఘోరలింగేశ్వర స్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో పట్టువస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కార్తీక మాసం విశిష్టత గురించి తెలియజేసి ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కాంగ్రెస్ పార్టీ విజయం హర్షణీయం

## ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమతతేజ



పీలేరు, డిసెంబరు 04 ప్రభాతవార్తః తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ యువనేత ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమతతేజ అన్నారు. సోమవారం అంబేద్కర్ కూడలి నందు బాణా సంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, సాయి సంపత్‌కుమార్, యూసఫ్, మహేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివ పార్వతులకు పూజాభిషేకాలు



గోపవరం,డిసెంబర్ 4 ప్రభాతవార్త;
మండల పరిదిలోని శివాలయాలల్లో సోమవారం అంగరంగ వైభవంగా శివ పార్వతులకు ప్రత్యేక పూజాభిషేకాలను నిర్వహించారు.ఇందులో బాగంగా మల్లెంకొండపైన వెలసిన శ్రీ మల్లకొండేశ్వరస్వామికి ఆలయ ఛైర్మెన్ గోవిందరెడ్డి ఆద్వర్యంలో కన్నుల పండుగగా పూజాభిషేకాలను నిర్వహించారు.అదే విదంగా రచాయిపేటలో వెలసి సోమేశ్వర స్వామికి ఆ గ్రామ పెద్ద సుందర్‌రామిరెడ్డి ఆద్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం భక్తుకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది.ఈ ఏడాది కార్తీక మాసానికి సంబందించిన పూజా కార్యక్రమాలను ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు.అదేవిదంగా నాగులకు ఒక్క పొద్దులను కూడా చెల్లించారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి డాక్టర్ రమేష్‌రెడ్డి



పీలేరు, డిసెంబరు 04 ప్రభాతవార్తః తుఫాను ప్రభావం వల్ల ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి రమేష్‌రెడ్డి సూచించారు. ఈసందర్బంగా డాక్టర్ మాట్లాడుతూ తుఫాను దష్యా ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు కలుషితం అయ్యే పరిస్థితి ఉంది, కావున ప్రజలు నీటిని కాచి చల్లార్చి తాగాలి, తాజా ఆహారమే భుజించాలి, ఆహార పదార్థాలు సురక్షిత ప్రాంతాలలో నిల్వ చేయాలి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని క్రమిసంహారకాలు చల్లి పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలి, చెత్తాచెదారం నిర్దేశించిన దూర ప్రాంతాలలో వేయాలన్నారు. జ్వరం, జలుబు, వికారం వాంతి, కడుపునొప్పి డయేరియా లాంటి అంటువ్యాధులు సమస్యలు ఉత్పన్నమైనచో నిర్లక్ష్యం చేయక ఆసుపత్రిలో త్వరగా చికిత్స పొందాలన్నారు. తడిసిన మీటర్ బోర్డు, స్విచ్‌బోర్డు తాకరాదన్నారు. ప్రభుత్వ అదికార ప్రకటనలు తూచా తప్పక పాటించాలని డాక్టర్ రమేష్‌రెడ్డి ప్రజలకు సూచించారు.

# చౌడమ్మ వృద్దాశ్రమంలో అన్నదానం..



కడప కార్పొరేషన్, డిసెంబరు 4, ప్రభాతవార్త: కార్తీక మాసం 3వ సోమవారం సందర్భంగా శ్రీ సాయి యువజన సేవా సంఘం ఛైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కడప సబ్ జైలు సమీపంలోని శ్రీ చౌడమ్మ వృద్ధాశ్రమంలో కడప తిరుమల టింబర్ డిపో అధినేత శ్రీకంచి గోపికృష్ణ, శ్రీ సూర్య డెవలపర్స్ అధినేత కంచి సురేంద్రనాథ్ (సూరి)ల సహకారంతో పేద వృద్దులకు అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మహా శివునికి ప్రీతికరమైన మాసం కార్తీక మాసం 3వ సోమవారం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం పూర్వజన్మ పుణ్యఫలమన్నారు. కార్తీక మాసంలో ధాన ధర్మాలు చేయడం వల్ల పరమశివుని అనుగ్రహంతో పుణ్య ఫలాలు లభిస్తాయన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన కంచి గోపీకృష్ణ, కంచి సురేంద్రనాథ్ (సూరి)లకు ఆశ్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి యువజన సేవా సంఘం ట్రస్ట్ సభ్యులు శంకరాపురం అశోక్‌కుమార్, వల్లీ బాషా (బొమ్మ), 9వ డివిజన్ మాజీ వార్డు సభ్యుడు భాస్కర్‌రెడ్డి, సుబ్బరాయుడు, మాధవరెడ్డి, శ్రీచౌడమ్మ వృద్ధాశ్రమం నిర్వాహకులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుస్కూల్‌లో వీల్‌చైర్స్ పంపిణీ



మదనపల్లె, డిసెంబర్ 4 ప్రభాతవార్త :
పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో బుద్ధిమాంద్యులకు వీల్‌ఛైర్స్, వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. రిటైర్డు రీజనల్ ఇన్స్‌పెక్టర్ నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా వెలుగుస్కూల్‌లో యంత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జన్మదిన వేడుకలను సోమవారం వెలుగుస్కూల్‌లో జరిపారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగుస్కూల్‌లో బుద్ధిమాంద్యులకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ బాగ్యలక్ష్మీ, రమాదేవి, వెంకటేష్‌ప్రసాద్, ప్రిన్సిపాల్ లీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సర్పంచిల సమావేశం



పీలేరు, డిసెంబరు 04 ప్రభాతవార్తః స్థానిక కేవీఆర్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగం శెట్టి సుబ్బరామయ్య అధ్యక్షతన పీలేరు నియోజకవర్గం సర్పంచిల సంఘ సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ నిధులు-విధులు విడుదల చేయని కారణంగా రెండోదవ ఆందోళనకు పిలుపునిచ్చి 16 డిమాండ్లతో కూడిన ఆందోలన పోస్టర్ ఆవిష్కరించారు.
ఈనెల 15వ తేదీన జరిగే జోన్ 4 సర్పంచిల సమావేశంలో కడపలో జరగనున్న కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు అందరూ హాజరుకావాలని కోరారు. ఈకార్యక్రమంలో జోన్ 4 కోఆర్డినేటర్ మునిరెడ్డి పాల్గొని 15న జరిగే సభను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ ఛాంబర్ కార్యదర్శి జనార్ధన్‌గౌడ్, మెంబరు రాష్ట్ర సర్పంచిలు సంఘం ప్రధాన కార్యదర్శి అమ్మిటి రెడ్డిరాము, లలిత, లక్ష్మీ

## గ్రామ పంచాయతీలో పన్నులు మరియు పన్నేతరాల లావాదేవీలు

### నగదు రహితంగా జరగాలి- జిల్లా పంచాయతీ అధికారి



రాయచోటి, డిసెంబరు 4, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీలో పన్నులు మరియు పన్నేతరాల లావాదేవీలు నగదు రహితంగా జరగాలని జిల్లాలోని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులను మరియు విస్తరణాధికారులను ఆదేశించినట్లు జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఇక మీదట నగదు లావాదేవీలు జరిపితే సంబంధిత పంచాయతీ కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆదేశించారు.

## డిసెంబరు 7న జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటన

### - జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్



రాయచోటి, డిసెంబరు 4, ప్రభాతవార్త: డిసెంబరు 7వ తేదీన జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియోకాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ కేంద్ర కరువు బృందం రాక సందర్భంగా ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబరు 7వ తేదీ ఉదయం 9 గంటలకు కేంద్ర కరువు బృందం అన్నమయ్య జిల్లాకు చేరుకుంటారని జిల్లాలో కరువు వల్ల దెబ్బతిన్న పలు గ్రామాల్లో రైతులు వేసిన పంటలను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్, డీఆర్ఓ సత్యనారాయణ, ఆర్డీవో రంగస్వామి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ విభాగం తహసీల్దారు శ్రావణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసన్నకుమార్, డీఆర్డీఏపీడీ సత్యనారాయణ, పశుసంవర్ధకశాఖ జేడీ గుణశేఖర్ పిళ్లై, డ్వామా పీడీ మద్దిలేటి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమానికి రూ.26కోట్లు



దువ్వూరు, డిసెంబరు 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని నీలాపురం గ్రామ సచివాలయ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఈ నాలుగేళ్లలో రూ.26కోట్లు లబ్ధి చేకూరిందని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అన్నారు. సోమవారం నీలాపురం గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సీఎం ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో వైకాపా నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి వైకాపా చేపట్టిన వివిధ అభివృద్ధిని వివరించారు. గతంలో చంద్రబాబునాయుడు చేసిన మోసాలు ప్రజలకు తెలుపుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. డ్వాక్రా రుణమాఫీ, రైతులకు రుణ మాఫీ తదితర హామీలు నెరవేర్చలేదన్నారు. సీఎం జగన్ ఇచ్చిన హామీలలో 98శాతం నెరవేర్చారని పేర్కొన్నారు. తిరిగి సీఎం అయ్యేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజగోపాల్‌రెడ్డి, రామయ్య, ఎంపీటీసీ రమేష్, గృహ సారథుల కన్వీనర్ శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



దువ్వూరు, డిసెంబరు 4, ప్రభాతవార్త: మండలంలోని వివిధ శివాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. 3వ సోమవారం సందర్భంగా దువ్వూరులోని భీమలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. నీలాపురంలోని కోన వల్లభేశ్వరస్వామి ఆలయంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పూజలు నిర్వహిచారు. పుల్లారెడ్డిపేటలోని త్రిపీటకాలయంలో తదితర శివాలయాల్లో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయాలకు వచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించారు.

## భూ హక్కు చట్టానికి వ్యతిరేకంగా

## గ్రామస్థాయి నుంచి ఉద్యమిస్తాం

### - భారత న్యాయవాదుల సంఘం




కడప లీగల్, రాయచోటి రూరల్, డిసెంబరు 4, ప్రభాతవార్త: ప్రజల ఆస్తులకు భద్రత లేని భూహక్కు చట్టానికి వ్యతిరేకంగా గ్రామ స్థాయి నుంచి ఉద్యమాన్ని చేపడతామని భారత న్యాయవాదుల సంఘం కడప, అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ అన్నారు. భూ హక్కుల చట్టం భూకబ్జాదారులకు వరంగా మారనున్నదని ఈ చట్టం అమలు కాకుండా ప్రతి ఒక్కరూ ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ చట్టం అమలులోనికి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కోర్టులు 151 సీనియర్ సివిల్ జడ్జీ కోర్టులు, 131, జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులు 271 కలిపి మొత్తం 553 కోర్టుల్లో సివిల్ కేసులను విచారించే అర్హతను కోల్పోతాయని ఆయన అన్నారు. 553 కోర్టులు స్థానంలో సివిల్ కేసులు పరిష్కారం చేయడానికి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయబోయే 26 ట్రిబ్యునల్స్ పని చేస్తాయని ఇవి త్వరితగతిన కేసులను పరిష్కరిస్తాయని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి మండలానికి ఒక కోరట్టునఉ ఏర్పాటు చేసి న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత దగ్గర చేసి త్వరితగతిన కేసులను పరిష్కరించడానికి ప్రభుత్వాలు సహకరించాలని ఒక వైపు సుప్రీంకోర్టు చెబుతుండగానే మరో వైపు న్యాయవ్యవస్థను ప్రజలకు దూరం చేసే విధంగా ఇలాంటి చట్టాలను సహజనియా సూత్రాలకు విరుద్ధమని ఆయన అన్నారు. రాజకీయ నాయకుల పలుకుబడికి లొంగిపోయే జేసీ లాంటి వారు న్యాయమూర్తులుగా మారిపోయి నిష్పక్షపాతంగా తీర్పులు ఇస్తారని చెపనపడం ప్రజల చెవుల్లోన్ల పూలు పెట్టడమే అన్నారు. పౌర హక్కుల సంఘం న్యాయవాది రెడ్డయ్య మాట్లాడుతూ దళిత బడుగు, బలహీనుల నుంచి భూములు గుంజుకోవడానికి డీకేటి, ఇనాం భూములపై ప్రభుత్వం ఇప్పటికే పేదల హక్కుల హరించే చట్టాలు చేసిందని ఇప్పుడు మళ్లీ చిన్న, న్నకారు రైతుల నోరు కొట్టే భూ స్వాముల చేతుల్లోకి భూములు వెళ్లిపోయే విధంగా భూ హక్కు చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని ఇది రాజ్యాంగ విరుద్ధమైన చట్టమన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా న్యాయవాదుల సమితి అధ్యక్షులు రాజ్‌కుమార్ రాజు, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌కుమార్, బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగముని, ఐఏఎల్ జిల్లా సహాయ కార్యదర్శి ఖాదర్‌బాషా, బహుజన న్యాయవాదుల సంఘం నాయకుడు నాగేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు కృష్ణయ్య, దనుంజయకుమార్, దేవేందర్‌రెడ్డి, టీవీ రమణ, హమాయన్ బాషా, ఆదిరెడ్డి నాయక్, బీవీ రమణ, హక్కుల సంఘం రవిశంకర్, సుబ్బరాయుడు, నిరంజన్, ఖిజర్ అలీ బాషా, న్యాయవాద గుమాస్తాలు రాజా, రామకృష్ణ, సుబ్బరామయ్య, నాగరాజు, న్యాయవాదులకు మద్దతుగా ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాసులు, రమేష్ బండి, ఈశ్వర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజాగా చూడాలన్నదే సీఎం ఆకాంక్ష

### - కోనంపేటలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 4, ప్రభాతవార్త: రైతును రాజాగా చూడాలన్నదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాలతో కోనంపేట గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు, జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను సచివాలయ సిబ్బంది వివరించారు. కోనంపేట గ్రామానికి వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందిన రూ.12కోట్ల నిధులు సంబంధించి బోర్డును స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండా ప్రసాద్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాజారెడ్డి, వ్యవసాయశాఖ సలహా మండలి సభ్యులు రవిరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, వైఎస్ఆర్‌సీపీ నాయకులు నాగమునిరెడ్డి, మాసూల్ సాబ్, వెంకటరాంరెడ్డి, అలీబాషా, పురుషోత్తం, రాఘవరెడ్డి, కుళాయప్ప, నరసింహారెడ్డి, ఖాజా, కార్తీక్, గంగిరెడ్డి, ఖాదర్ వలీ, సభాపతి, ప్రభాకర్, వెంకటరమణ, వార్డు వాలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంగంపేట ఇంటి స్థలాల పంపిణీలో మతలబు

### - ఇంటి స్థలాల ప్లాట్లు పంపిణీలో గ్రామస్థులు అభ్యంతరాలు

ఓబులవారిపల్లె, డిసెంబరు 4, ప్రభాతవార్త: మంగంపేట ఆర్‌ఆర్-5 కాపుపల్లి ప్లాట్ల కేటాయింపులో రెవెన్యూ వారి అలసత్వం గ్రామంలో పలు రకాల వివాదాలకు కారణమవుతోంది. లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయించాల్సిన రెవెన్యూ వారు కలెక్టరు చెప్పిన ప్రకారం కాకుండా వారి అలసత్వం చేస్తూ గ్రామ ప్రజలకు అందాల్సిన పరిహారం విషయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ వారు కలెక్టరు చెప్పిన విధంగా చట్ట ప్రకారం వ్యవహరించి సత్వరమే ప్లాట్ల కేటాయింపును లాటరీ ద్వారా ముగించి పరిహారం అందజేయాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## గుండె పోటుతో అయ్యప్ప మాల ధారణ వ్యక్తి మృతి



లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 4, ప్రభాతవార్త: మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లెకు చెందిన వెంకటేష్(35) అయ్యప్పస్వామి మాలధారణ వేసిన వ్యక్తి మృతి చెందాడు. వివరాలి ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లె కుర్నూతల బ్యాంక్ బజార్లను చూస్తున్న వెంకటేష్ 15 రోజుల క్రితం మాల ధరించారు. ఈనెల 2వ తేదీన శనివారం అయ్యప్ప కొండకు బయలుదేరారు. అయితే అన్ని దేవస్థానాలు చూసుకొని సోమవారం శబరిమలై కొండ ఎక్కే సమయంలో ఒక్క సారిగా గుండె నొప్పి వచ్చి కుప్పకూలిపోయినట్లు పక్కనే ఉన్న అయ్యప్ప భక్తులు బంధువులకు తెలిపారు. విషయం తెలుసుకొన్న కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## శభాష్ వెంకట సుబ్బయ్య!

### - ఆటో డ్రైవర్ నిజాయితీ- ఆటోలో మరిచిపోయిన బంగారు నగల చేతి సంచిని పోలీసు స్టేషన్‌లో అప్పగింత
### - అభినందించి ప్రశంసా పత్రం అందజేసిన ఎస్పీ

కడప క్రైం, డిసెంబరు 4, ప్రభాతవార్త: ఆటోలో వెళ్తూ రూ.2లక్షలు విలువైన బంగారు ఆభరణాలు ఉన్న చేతి సంచిని మరిచిపోయారు. ఆటోలో సంచిని గుర్తించిన డ్రైరు వెంకట సుబ్బయ్య నిజాయితీగా పోలీసు స్టేషన్‌లో అప్పగించి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆటో డ్రైవరు ఎన్.వెంకట సుబ్బయ్యకు ప్రశంసా పత్రం అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. స్ఫూర్తిదాయకంగా నిలిచారని పేర్కొన్నారు. రాజంపేటకు చెందిన మేరువ వెంగమ్మ జంగాలపల్లెలోని తన తల్లి ఇంటికి శుభ కార్యానికి వచ్చారు. ఈనెల 2న కమ్మపల్లెకు వెళ్లి ఎసాయంత్రం ఆటోలో జంగాలపల్లెకు తిరిగి ప్రయాణంలో వెళ్లి ఆటోలో బ్యాగును మరిచిపోయింది. బ్యాగ్‌ను గుర్తించిన ఆటో డ్రైవరు సిద్దవటం పోలీసు స్టేషన్‌కు చేరుకొని ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజుకు సురక్షితంగా అందజేశారు. బాధిత మహిళకు పోలీసులు సమాచారం ఇచ్చి నగలతో కూడిన బ్యాగును అందజేశారు. పోలీసులు బాధితురాలికి నిజాయితీగా తనకు బ్యాగును అందజేసిన వెంకటసుబ్బయ్యకు పోలీసు శాఖకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.




## జిల్లాలోని పాఠశాలలు, విద్యాసంస్థలకు మంగళవారం సెలవు- జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్

రాయచోటి, డిసెంబరు 4, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లాపై మిచౌంగ్ తుఫాన్ ప్రభావం నేపథ్యంలో జిల్లాలోని పాఠశాలలు, విద్యా సంస్థలకు మంగళవారం సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ తెలిపారు. తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా రైల్వేకోడూరు, రాజంపేట తదితర ప్రాంతాల్లో తుపాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ కోరారు. ఈదురుగాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ సూచన మేరకు అన్నమయ్య జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు మరియు విద్యా సంస్థలకు మంగళవారం సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు.

### జిల్లా కలెక్టరును మర్యాదపూర్వకంగా

## కలిసిన జనన మరణ రిజిస్ట్రేషన్ డైరెక్టర్

రాయచోటి, డిసెంబరు 4, ప్రభాతవార్త: రాష్ట్ర జనన మరియు మరణ సివిల్ రిజిస్ట్రేషన్ డైరెక్టర్ బాల కిరణ్ సోమవారం అన్నమయ్య జిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీష జనన మరియు మరణ సివిల్ రిజిస్ట్రేషన్ డైరెక్టర్ బాల కిరణ్ మరియు జేసీ పర్హాన్ అహ్మద్‌ఖాన్‌లు జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.కొండయ్య, డీసీహెచ్‌ఎస్ డేవిడ్ సుకుమార్, డీపీఎంవో రియాజ్, వైద్యాధికారి జిల్లా గణాంకాధికారి ఓబుల్‌రెడ్డి తదితరులు

## 6వ తేదిన 2023 కులగణనకై రౌండ్ టేబుల్ సమావేశం.

మైదుకూరు డిసెంబర్ 4, ప్రభాత వార్త : కుల-గణన -2023 కోరకు మండల మరియు మునిసిపల్ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం 6వ తేది బుధవారం ఉదయం 10:45ని"లకు పోరుమామిళ్ల రోడ్డులోని నూతన మునిసిపల్ కార్యాలయములో మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యములో నిర్వహించబడునని ఎంపీడీఓ రమణారెడ్డి తెలిపారు. కావున మండల మరియు మున్సిపాలిటీ పరిధిలోని కుల నాయకులు మరియు మునిసిపల్ చెర్మన్, జడ్పీటీసీ, మండల పరిషత్ అధ్యక్షులు, ఎంపీటీసీలు సర్పంచులు,మునిపిల్ కౌన్సిలర్లు మరియు ఎస్సి,ఎస్టీ, బీసీ, మైనారిటీ కులసంఘాల పెద్దలు తప్పక హాజరై మీ యొక్క సూచనలను, సలహాలను తెలియజేయవలసినదిగా కోరారు. ఈకార్యక్రమమునుజయప్రదం చేయవలసినదిగా కోరారు. 00

## విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన జగన్ ప్రభుత్వం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు డిసెంబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్తుకై విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు చేస్తూ నాడు నేడు మనబడి పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలే మార్చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి దేనని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. నాడు నేడు మనబడి పథకం ద్వారా మంజూరు అయిన స్థానిక ఊటుకూరు వీరయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాల లో నిర్మిస్తున్న తరగతి గదులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊటుకూరు వీరయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాలకు నాడు నేడు మనబడి పథకం ద్వారా రెండు కోట్లు మంజూరు చేశామని ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని మిగిలిన 20 శాతం పనులను త్వరితగతిన పూర్తి చేసి డిసెంబర్ 21 సీఎం జగన్ పుట్టినరోజున ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇప్పటికే 86 పాఠశాలలకు 43 కోట్ల రూపాయలతో పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసిపి రాష్ట్ర ఆదరణపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ పోలీసు కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి, కౌన్సిలర్ లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి కమల్ భాష కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ ఎంఈఓ శోభ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓం నమ:శివాయ... శంభోశంకరా...

## భక్తిశ్రద్ధలతో కార్తీక 3వ సోమవారం వేడుకలు



రాజంపేట అర్బర్, డిసెంబరు 4 ప్రభాతవార్త

పవిత్ర కార్తీక మూడో సోమవారం వేడుకలు భక్తిశ్రద్ధలతో శివనామస్మరణతో జరిగాయి. జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన అత్తిరాల త్రేతేశ్వరస్వామి ఆలయానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. అత్తిరాల మడుగులో స్నానం చేసి త్రేతేశ్వరస్వామిని దర్శించుకున్నారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న గుండ్లూరు అగస్తీశ్వరస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఒకవైపు వర్షం పడుతున్నా భక్తులను లెక్కచేయకుండా శివున్ని దర్శించుకున్నారు. మూడో వారం కావడంతో కేదారేశ్వర వ్రతాలను, నోములను భక్తులు నోచకున్నారు. రాజంపేట శివాలయంలో రామలింగేశ్వరస్వామిని అత్యంత సుందరంగా అలంకరించారు. సోమవారం రాత్రి స్వామికి ప్రత్యేక హారతి ఇచ్చారు. మందపల్లె శివాలయంలోను కార్తీకమాస వేడుకలను నిర్వహించారు. మన్నూరు శివాలయం కార్తీక దీపాలతో శివనామస్మరణతో మారుమ్రోగింది. భక్తకన్నప్ప జన్మస్థలి ఊటుకూరు శివాలయంలో భక్తులు పోటెత్తారు. స్వామికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. భువనగిరిపల్లెలో అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పడిపూజ అనంతరం అన్నదాన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయుడు పాల్గొన్నారు. అలాగే జాతీయ రహదారిలోని అయ్యప్ప ఆలయంలో పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ పడిపూజ మహోత్సవంలో కూడా బత్యాల పాల్గొన్నారు. అయ్యప్ప భక్తులకు బిక్ష ఏర్పాటు చేశారు. ఉదయం అన్నపూర్ణదేవి, అయ్యప్ప మూలవిరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

